# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 30 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 02 పేజీలు 08 వెల : 6/-




## రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ

# నిరంతర ప్రక్రియ

**రేషన్ కార్డుల జారీ ప్రాజెక్టుల నిర్మాణాలను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం**

**నియోజకవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుంది**

**రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులందరికీ నూతన రేషన్ కార్డులను జారీ చేస్తుందని, ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియని రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రంలోనీ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వారికి ప్రతినెల ప్రతి ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ,తాము దారిద్ర రేఖకు దిగువనున్న వారందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలని నిర్ణయించడమే గాక రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని చేపడ్డటం జరిగిందన్నారు. ఈ మేరకు భువనగిరి నియోజకవర్గంలో 70,265 కార్డులు ఉండేవని నూతనంగా 6166 కార్డులను జారీచేయడం జరిగిందని మంత్రి వివరించారు.రేషన్ కార్డ్ యూనిట్స్ 19164, నెంబర్ ఆడిషన్స్ 22034, మొత్తం యూనిట్స్ 41198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు

మిగతా 8లో..

## సిందూర్ ఆపాలని

# ఏ దేశాధినేతా చెప్పలేదు

### మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు మాట్లాడారు..

- పాక్ భారీ దాడికి సిద్ధమవుతోందని బెదిరించారు
- అంతకు అంతా బదులిస్తామని.. బుల్లెట్‌కు శతఘ్నితో సమాధానం ఇస్తామని స్పష్టంగా చెప్పాను
- 'ఆపరేషన్ సిందూర్'తో మన సామర్థ్యం ఏమిటో ప్రపంచమంతటికీ తెలిసింది
- సైనిక దళాలపై నమ్మకంతో స్వేచ్ఛ ఇచ్చాం
- 'చాలా దెబ్బతీశారు.. ఇక చాలు' అంటూ పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చింది
- ప్రపంచమంతా భారత్‌కు మద్దతుగా నిలిచింది
- కాంగ్రెస్ మాత్రం పాకిస్థాన్‌కు రిమోట్‌గా మారింది
- వాళ్లు రాజకీయ లబ్ధి కోసం చేసిన ఆరోపణలు
- 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం

**న్యూఢిల్లీ** :పహల్గాం ఉగ్రదాడి అంశంలో పాకిస్థాన్‌కు బుద్ధిచెప్పేందుకు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆపాలని ఏ ప్రపంచ నేత కూడా భారత్‌ను అడగలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటు వేదికగా ప్రకటించారు. తానే భారత్, పాక్ యుద్ధాన్ని ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను తోసిపుచ్చేలా స్పష్టత ఇచ్చారు. మూడు దేశాలు తప్ప మొత్తం ప్రపంచ దేశాలన్నీ భారత్‌కే మద్దతు పలికాయని చెప్పారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం.. ఎంతో పరాక్రమం చూపిన మన సైనికులకు మద్దతుగా నిలవకుండా. పాకిస్థాన్‌ను వెనకేసుకొచ్చేలా సందేహాలు వ్యక్తం చేశాయని మండిపడ్డారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో జరిగిన చర్చకు ప్రధాని మోదీ సమాధానం చెప్పారు. సుమారు రెండు గంటల పాటు ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా నిర్వహించామని చెప్పడంతోపాటు కాంగ్రెస్‌పై విమర్శల తూటాలు ఎక్కుపెట్టారు. చివరగా పాకిస్థాన్‌కూ హెచ్చరికలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనతో మాట్లాడారని ప్రధాని మోదీ వెల్లడించారు. "మే 9న రాత్రి నాతో మాట్లాడేందుకు జేడీ వాన్స్ మూడు, నాలుగు సార్లు కాల్ చేశారు. సైనికాధికారులతో సమావేశాలతో బిజీగా ఉన్నాను. చివరికి కాల్ మాట్లాడాను. పాకిస్థాన్ భారీ దాడి చేయబోతోందని జేడీ వాన్స్ నన్ను హెచ్చరించారు. పాకిస్థాన్ దాడి చేస్తే భారత్ అంతకు మించి బదులిస్తుందని.. వారు బుల్లెట్లు వాడితే మేం శతఘ్నులతో బదులిస్తామని ఆయనకు స్పష్టం చేశాను. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆపాలని ప్రపంచంలో ఏ దేశానికి చెందిన ఏ నేత కూడా భారత్‌ను అడగలేదు. ఐక్యరాజ్యసమితిలో కేవలం మూడు దేశాలు



మాత్రమే పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడాయి. మిగతా అన్ని ప్రపంచ దేశాల నుంచి భారత్‌కే మద్దతు లభించింది. కానీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ మన దేశ సైనికులకు మద్దతుగా నిలవలేదు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ నేతలు నన్ను లక్ష్యంగా చేసుకుని గుప్పించిన అవివేకమైన ఆరోపణలు.. సైన్యం నైతిక విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి" అని మోదీ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ ఆయుధాలు, రక్షణ వ్యవస్థల్లో డొల్లతనం ఏమిటో, భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన డ్రోన్లు, క్షిపణుల ప్రతాపం ఏమిటో ప్రపంచానికి తెలిసిందని ప్రధాని మోదీ చెప్పారు. "పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా కేవలం 22 నిమిషాల్లో పాకిస్థాన్ భూభాగంలో లోపలి ప్రాంతాల్లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం.

మిగతా 8లో..

## బిసి బిల్లు కోసం నిరాహార దీక్ష చేస్తా

- బిసి బిల్లు కోసం 72 గంటల నిరాహారదీక్ష
- ఆగస్టు 4 నుంచి 7వరకు ఇందిరా పార్క్‌లో దీక్ష చేస్తా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష చేస్తే అప్పటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు బిసి బిల్లుల కోసం అదే తరహాలో నిరాహారదీక్ష చేస్తానని స్పష్టం చేశారు. నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతామని.. ఒకవేళ పర్మిషన్ ఇవ్వకుంటే ఎక్కడ ఉంటే అక్కడే నిరాహారదీక్షకు దిగుతానని స్పష్టం చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యునైటెడ్ పూలే ఫ్రంట్, బిసి సంఘాల నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆగస్టు 4వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్‌లో నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యుపిఎఫ్ చేసిన పోరాటాలకు దిగివచ్చే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిసిల కోసం రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని కానీ



ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదున్నారు. గతంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన ధర్నాను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీనే పట్టించుకోలేదని, ఇప్పుడు కూడా ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పకుండా పార్టీ పరంగా ధర్నా చేస్తామని పిలుపునివ్వడం బిసిలను వంచించడమే అని పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టు చెప్పింది కాబట్టి సెప్టెంబర్ నెలాఖరులోకా ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని.. గడువులోగా ఎన్నికలు నిర్వహించడం ఎంత ముఖ్యమో.. బిసిలకు రిజర్వేషన్ల కోటా పెంచడం కూడా అంతే ముఖ్యం అని ఎంఎల్‌సి కవిత అన్నారు. బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే, రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర వేయకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయలేదని ప్రశ్నించారు.



## పదండి ప్రజల్లోకి..

# స్థానిక ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే

**ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని ..' ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులూ హాజరయ్యారు. అయితే ఆమె జిల్లాల వారీగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు పాదయాత్రలో పాల్గొంటారు.

## కృష్ణమ్మ పరవళ్లు.. సాగర్ గేట్లను ఎత్తిన మంత్రులు

- 18 ఏండ్ల తర్వాత జులైలోనే నిండిన ప్రాజెక్టు
- ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడమే కాంగ్రెస్ లక్ష్యం : మంత్రులు ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- అలిగిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఉత్తమ్ ఆలస్యంగా వచ్చారని ఆగ్రహంతో గైర్హాజరు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగుల సమీపానికి చేరుకోవడంతో మంగళవారం ఉదయం మంత్రులు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. పై నుంచి వరద ప్రవాహం పెరగడంతో సాయంత్రానికి అధికారులు పూర్తి గేట్లను ఎత్తారు. మొత్తం 26 గేట్ల ద్వారా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తోంది. 18 ఏండ్ల తరువాత.. నెల ముందుగానే నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి. నల్లగొండ



జిల్లా నాగార్జునసాగర్‌లో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## నూతన రేషన్ కార్డులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

మండలంలో చిర్రకుంట గ్రామంలో 60 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. చిర్రకుంట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్దిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉండి కార్డులు రాని వారు, పేర్లు చేర్చబడని వారు చింతించవద్దని, మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, నాయకుడు ఒడ్నాల కొమురయ్య లు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ హాయంలో ఒక్క కొత్త రేషన్ కార్డును సైతం జారీ చేయలేదని, దీంతో చాలా మంది పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల, సన్న బియ్యం పంపిణీతో ప్రతి పేదవాడు మూడు పూటలా సన్న బియ్యంతో కడుపు నిండుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అనడానికి ఇదే నిదర్శనమని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రోడ్లు, విద్యా సౌకర్యాలు వంటి పలు రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు సంపత్ రావు, కొప్పుల రాములు, అత్తి పోశయ్య, దుర్గం సుధాకర్, కామెర బాలయ్య, మెండే మహేందర్, ఉప్పులపు భూమయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, స్థానిక రేషన్ డీలర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సన్మానించిన దుర్గం అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మంగళవారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూరు నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, భగవద్గీతను బహుకరించారు.

## మహబూబాబాద్ కేంద్రీయ విద్యాలయంలో మాక్ పార్లమెంటు

### విద్యార్థులే పార్లమెంటు సభ్యులుగా పాత్ర

### పాలకపక్షం, ప్రతిపక్షాల వాదనలు

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను, సోషల్ టీచర్ యాసిన్ ను

### అభినందించిన విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మంగళవారం కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులచే మాక్ పార్లమెంటు సభను నిర్వహించారు. విద్యార్థులే పార్లమెంటు సభ్యులు గా వ్యవహరించి పాలక, ప్రతిపక్షాల పాత్రను పోషించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల విద్యార్థులు సాత్విక,సంజూత,తేజస్,అభినవ్,తౌసిఫ్,రిచిస్,నమన్, జాహ్నవి లు దేశంలోని సమస్యలను లేవనెత్తారు.విద్యా సమస్యలను, స్పోర్ట్స్, వ్యవసాయం, దేశ రక్షణ, ఆరోగ్యం, మహిళా సాధికారత, ఆరోగ్యం,వంటి తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కి తెచ్చారు.తదుపరి స్పీకర్ వ్యవహరించిన అక్షిత్ పాలక పక్షం వారికి , వారికి సంబంధించిన మంత్రులకు మాట్లాడవలసిందిగా స్పీకర్ కోరారు. పాలక పక్షం సభ్యులు సమర్థవంతంగా సమాధానం ఇస్తూ...అందరిని ఆశ్చర్యపరిచారు. ప్రధాన మంత్రి గా భవ్యశ్రీ, కేంద్ర ఆర్థిక మంత్రిగా సాత్విక్, మహిళా సాధికారిక మంత్రిగా వర్షిత, వ్యవసాయ శాఖ మంత్రిగా విరించి మౌర్య హెూమ్ మంత్రిగా ప్రణీత, విద్యాశాఖ మంత్రిగా అన్వేష్ పాత్రను పోషించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ.దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, చదువుతోపాటు, పలు సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. భారత పార్లమెంటు వ్యవస్థను చక్కగా వివరించిన విద్యార్థులను, సోషల్ స్టడీస్ టిచర్ యాసిన్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాలతో క్రమశిక్షణతో కూడిన విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలతో జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయం నూతన భవనాన్ని షెడ్యూల్ కులాల సహకార సంస్థ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, 13వ పటాలము కమాండెంట్, సమన్వయకర్త శ్రీధర్,హాజీపూర్ తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఏ పాఠశాలలో అయినా ఒక ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలలో వివిధ ప్రాంతాలు, వివిధ భాషలు, వివిధ సంస్కృతల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికగా విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అందించబడతాయని, కేంద్రీయ విద్యాలయాలలో విద్య అభ్యసించిన వారు ఉన్నత విద్య అనంతరం జాబ్ మార్కెట్ లో రాణించేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తాము నేర్చుకున్న క్రమశిక్షణతో పరిష్కరించు కుంటూ ముందుకు సాగుతారన్నారు. ఏకాగ్రతతో కష్టపడే వారు విజయం సాధిస్తారని, తమ జీవితంలో ఎదుర్కొనే హెచ్చుతగ్గులను అధిగమించి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కళలు ఇతర ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, సమాజాన్ని తెలుసుకోవాలని సూచించారు. సోషల్ స్కిల్స్ తప్పనిసరిగా తెలుసుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, పిల్లలతో ప్రవర్తించే విధానంలో తమ సంస్కారం కనిపిస్తుందని తెలిపారు. సత్ప్రవర్తన, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, పోటీ తత్వానికి పాఠశాల పునాది వంటిదన్నారు. జిల్లాలోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అదే విధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరి శీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరిం చాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచు కోవాలని, ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మండల కేంద్రంలోని నర్మద ఫర్టిలైజర్ దుకాణాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి లతో కలిసి సందర్శించి, స్టాకు నిల్వలు, రిజిస్టర్లు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా ఎరువులు, విత్తనాలు, యూరియా సమృద్ధిగా ఉన్నాయని, రైతులకు విక్రయించే వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, నకిలీ, నిషేధిత అంశాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పద్దనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, భవిత కేంద్రం, సబ్బెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా బోధన అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వణ అధికారి గణపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు.అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవననిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## కార్మిక సమస్యల పరిష్కారంలో యాజమాన్యం మొండివైఖరి

### ఆగస్టు 1న ఏఐటీయుసి ఆధ్వర్యంలో నిరసన




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి ఎన్ని సార్లు తీసుకుపోయినా సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తుందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, సింగరేణి యాజ మాన్యం మొండి వైఖరికి నిరసనగా ఆగస్టు 1న ఏరియాలోని అన్ని గనులు, ఓసిపిలు, విభాగాలలో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, పెర్క్స్ పై ఐటి యాజమాన్యమే చెల్లించాలని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి వచ్చిన లాభాల నుండి కార్మికులకు లాభాల వాటా 35 శాతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన స్ట్రక్చరల్ సమావేశంలో సైతం సమస్యలను యాజమాన్యం దృష్టికి సైతం తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కార్యదర్శి భీమనాథుని సుదర్శన్, అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి శర్మ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఏరియా నాయకులు, వివిధ గనుల పిట్ కార్యదర్శులు, వర్క్ షాప్ పిట్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని నివారించడంలో సింగరేణి కృషి అభినందనీయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఏరియాలో తాగునీటి ఎద్దడిని నివారించడానికి సింగరేణి యాజమాన్యం, ఏరియా జిఎం జి దేవేందర్, సివిల్ ఎస్ఈ రాము ల కృషిని కార్మిక వర్గం మర్చిపోరానిదని, వారి కృషి అభినందనీయమని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. మంగళవారం ఏరియా సివిల్ విభాగం అధికారుల పర్యవేక్షణలో యూనియన్ నాయకులు సింగరేణి తాగునీటి ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, సుదర్శన్ లు మాట్లాడుతూ, సింగరేణి యాజ మాన్యం సారథ్యంలో చతులాపూర్ సరిహద్దుల్లో తాగునీటి కోసం సుమారు 9 కోట్ల రూపా యలతో మూడు బోర్ వెల్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బోరువెల్స్ ద్వారా నీటిని ఏరియాలోని 3ఏ సెక్షన్ ఫిల్టర్ బెడ్ కు పంపించి, అక్కడ నీటిని ఫిల్టర్ చేసి, పంపుల ద్వారా కాలనీ వాసులకు, ప్రజలకు ఈ సందర్భంగా ఫిల్టర్ అయినా నీటిని సివిల్ అధికారులు సేకరించి, టెస్టింగ్ కోసం పంపించారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్ అండ్ పిసి కార్యాలయం ఎదుట కూరగాయల మార్కెట్ కు వెళ్లే రహదారి వర్షాల వల్ల గుంతలు ఏర్పడడంతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి, సివిల్ విభాగం అధికారుల సహకారంతో రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యూనియన్ సివిల్ పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, ఏరియా నాయకులు టేకుమట్ల తిరుపతి, యూనియన్ కోశాధికారి జీ సుదర్శన్ రెడ్డి, సివిల్ అధికారి రాకేష్, సివిల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా రాణించాలని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని నస్పూర్ పట్టణం తీగల పహాడ్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పీఎంశ్రీ పథకం కింద దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ పాఠశాలలను స్మార్ట్ పాఠశాలలుగా ఉండేలా, ప్రతి పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి, పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్, లా విద్యా సంస్థలను వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, పేద ప్రజలకు విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, మిట్టపల్లి మొగిలి, కుర్రె చక్రి, కాదాసు భీమయ్య, మద్ది సుమన్, చల్లా విక్రమ్, కట్కూరి తిరుపతి, కట్కూరి సతీష్, పులి ప్రవీణ్, కోర నాగార్జున, దూట కిరణ్, మాలోత్ జ్యోతి లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-07-2025
3

# లక్షట్టిపేట్ బాలికల గురుకుల విద్యాలయంలో స్పాట్ కౌన్సిలింగ్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. జులై 31న విద్యార్థినీలు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో ఉదయం 9 గంటలకు నిర్వహించు కౌన్సిలింగ్ హాజరై, ముందుగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తమ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత మెరిట్ లిస్ట్ ప్రకటించడం జరుగు తుందని, రెండు గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించడం జరుగుతుందని వివరించారు. అర్హత గల బాలికలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్లు రిజర్వేషన్ ప్రకారం, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ప్రతిపాదికన కేటాయించబడతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు రాష్ట్రంలో నిర్వహించిన మార్చి 2025 ఎస్ఎస్సి పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలని, అడ్మిషన్ కోరుతూ అవసరమైన అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు కౌన్సిలింగ్ సమయంలో సమర్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినీల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1.5 లక్షల రూపాయలు మించకూడదన్నారు. జనవరి 1, 2025న అంతకు ముందు ముందు తేదీలో మండల తహశీల్దార్ చే జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వయస్సు ఆగస్టు 31, 2025 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్సీ విద్యార్థినీలకు ఒక సంవత్సరం సడలింపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అడ్మిషన్ పొందిన వారు మరుసటి రోజు తప్పనిసరిగా కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణం, మండలంలో పలు దేవాలయాలలో మంగళవారం గరుడ పంచమి(నాగుల పంచమి) వేడుకలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉదయం నుండే మహిళా భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్థానిక దేవాలయంలోని నాగదేవతలకు పూజలు నిర్వహించేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా పలు ఆలయాల అర్చకులు మాట్లాడుతూ,భక్తులు తమకున్న గ్రహదోష,కాలసర్పదోష నివారణకు నాగదేవతలను పూజించడం జరుగుతుందని తెలుపుతూ నాగుల పంచమి విశిష్టతను వివరించారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు కనుకుంట్ల సరిజ, శ్రీనివాస్ ప్రశాంత్ ల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, అడప రాజేందర్, బొడిగెల ఉమేష్ గౌడ్, కనుకుంట్ల ప్రశాంత్, దాతలు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఖాళీల భర్తీలకు స్పాట్ కౌన్సిలింగ్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నిర్వహించబడుతున్న కాళేశ్వరం జోన్ 1లోని జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వివిధ గ్రూపుల్లో మిగిలి ఉన్న అతికొద్ది ఖాళీలను బాలబాలికల భర్తీ చేయడానికి ఏ జూనియర్ కళాశాలకి అక్కడే స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కాళేశ్వరం జోన్ 1, జోనల్ అధికారిని హెచ్ అరుణకుమారి మంగళవారం ప్రకటనలో తెలిపారు. జులై 31న కాళేశ్వరం జోన్ లోని అన్ని బాలుర, బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జులై 31న విద్యార్థినీలు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో ఉదయం 9 గంటలకు నిర్వహించు కౌన్సిలింగ్ హాజరై, ముందుగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తమ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత మెరిట్ లిస్ట్ ప్రకటించడం జరుగుతుందని, రెండు గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించడం జరుగుతుందని వివరించారు. అర్హత గల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్లు అన్నీ ఆయా జూనియర్ కళాశాలల పరిధిలో కొనసాగుతాయని, అడ్మిషన్లు రిజర్వేషన్ ప్రకారం, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ప్రతిపాదికన కేటాయించబడతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు రాష్ట్రంలో నిర్వహించిన మార్చి 2025 ఎస్ఎస్సి పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలని, అడ్మిషన్ కోరుతూ అవసరమైన అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు కౌన్సిలింగ్ సమయంలో సమర్పించాలని సూచించారు. విద్యార్థులు వారి సొంత జిల్లా ఉమ్మడి జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదవ తరగతిలో తెలుగు మీడియం చదివిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా విద్యార్థినీల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1.5 లక్షల రూపాయలు మించకూడదన్నారు. జనవరి 1,2025న అంతకు ముందు ముందు తేదీలో మండల తహశీల్దార్ చే జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వయస్సు ఆగస్టు 31,2025 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్సీ విద్యార్థినీలకు ఒక సంవత్సరం సడలింపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జోనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నవారు, వివిధ కళాశాలలలో దరఖాస్తు సమర్పించిన వారు సైతం ఈ స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని సూచించారు.

## గుంతలమయ రహదారితో ఇక్కట్లు

### పట్టించుకోని ఏరియా జిఎం





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణంలోని మొదటి జోన్ కార్మిక కాలనీలో గల రహదారి గుంతల మయంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళ వారం కార్మిక కాలనీ ప్రజలతో పాటు భగత్ సింగ్ నగర్, శ్రీపతి నగర్, దీపక్ నగర్ కాలనీ ప్రజలు మాట్లాడుతూ, గత నాలుగు నెలల కాలంలో ఏరియా జిఎం కు ఆరు సార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రోడ్డు బాగు చేయాలని మూడుసార్లు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సైతం జిఎం కు సూచించిన ఏరియా జిఎం స్పందించకుండా నిమ్మకు నేరెత్తినటువంటి వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు ఏర్పడడంతో ఈ రహదారి గుండా ప్రయాణించే కార్మికులు, ప్రజలు, విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఏరియా జిఎం, సింగరేణి అధికారులు పట్టించుకోవడం పోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి, నూతన రహదారిని నిర్మించాలని కోరారు. లేని పక్షంలో ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాయబారపు కిరణ్, వెంకన్న, రసూల్, సోమయ్య, శేఖర్, పోలు శ్రీనివాస్, కిష్టయ్య, సురేందర్, రవికిరణ్ లు పాల్గొన్నారు.

# అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలతో అధునాతన సాంకేతిక విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు అడ్వాన్సుడ్ టెక్నాలజీ హబ్ లుగా మారి అత్యాధునిక మౌలిక వసతులతో అధునాతన సాంకేతిక విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ వై రమేష్, ఇతర అధికారులతో కలిసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలతో నైపుణ్యతతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారం, ప్రముఖ ఇండస్ట్రీలో భగస్వామ్యంతో యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో ఇండస్ట్రీ 4.0 మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 65 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లలో 11 వేల 132 సీట్లు అందుబాటులో ఉన్నాయని, వచ్చే విద్యా సంవత్సరంలో మరో 46 సెంటర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని,యువత భవిష్యత్తు కోసం 5 వేలకోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 111 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీరాంపూర్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ టి సుజాత, శిక్షణ అధికారులు దత్తాత్రి, శ్రీధర్, మనోహర్, సీనియర్ సహాయకులు రామస్వామి, ఏటిఓ సంధ్య లు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభసాటి

### ఆర్మూర్ ఎ డి ఎ విజయలక్ష్మి....



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.**
ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అత్యధిక లభాలు ఆర్జించవచ్చని, ఈ పంట లాభసాటిదని ఎ డి ఎ విజయలక్ష్మి పేర్కొన్నారు. మాక్లూర్ మండలం బోర్గం గ్రామంలో పామ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో పామాయిల్‌కు భారీ డిమాండ్ ఉందని తెలిపారు. వంట నూనెగా, బేకరీ ఫుడ్స్,కాస్మెటిక్స్ తయారీలో దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారని వివరించారు. ఈ పంటను ఒక్కసారి నాటితే నాలుగో సంవత్సరం నుంచి 30 ఏళ్ల వరకు నిరంతరాయంగా నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఎకరానికి కనీసం 8 నుంచి 12 టన్నుల దిగుబడితో సుమారు రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ పంటకు కోతులు, అడవి పందుల వల్ల నష్టం ఉండదని, అధిక వర్షాలకు కూడా తట్టుకుంటుందనిఆమే స్పష్టం చేశారు. మొదటి మూడు సంవత్సరాలు మొక్కలు నాటిన తర్వాత, మధ్యలో పత్తి, మొక్కజొన్న, సోయా, కూరగాయలు వంటి అంతర పంటలను పండించు కోవచ్చని ఆయన రైతులకు సూచించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు,అమ్మకాలు ప్రభుత్వం నుంచి కూడా ఆయిల్ పామ్ సాగుకు అనేక ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. ఎన్ఎంఈఓ-ఓపి స్కీం కింద మొదటి నాలుగు సంవత్సరాలు ఎకరానికి రూ. 4,200 చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. మొక్కల మీద 90% సబ్సిడీతో పాటు ఇతర ప్రోత్సాహకాలు 80% నుంచి 100% వరకు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ పంటకు చీడపీడల బెడద తక్కువని, దళారీ వ్యవస్థ లేదని, నేరుగా ఆయిల్ పామ్ కంపెనీలకే విక్రయించుకోవచ్చని వెల్లడించారు. అనంతరం అమ్రాద్ గ్రామంలో గంగమోహన్ రైతు వేసిన ఆర్ డి ఆర్ 1200 అనే వరి పొలంను సందర్శించారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు మెడల్స్

### మెడల్ విన్నర్స్ ను సన్మానించిన అసోసియేషన్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**
తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా చెందిన క్రీడాకారులు మెడల్స్ సాధించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అజ్మత్ ఖాన్ తెలిపారు. రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గుర్రం కృష్ణ అధ్యక్షుడు, కొమురయ్య, కార్యదర్శి మీర్ వహాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో రాణించిన సహర్ష్ రెడ్డి, శివశ్మిక, అధ్య, శీతల్, మహీన్ ఫిర్దోస్, సంజన, రాం నాయక్, వర్షిణి గోల్డ్ మెడల్స్ సాధించారు. మయాంక్ తేజ్, స్వరిత్ తేజ్, స్వాతి శ్రీ, రాం నాయక్ సిల్వర్ మెడల్ సాధించారు. వర్ధన్, అక్షోభ్య, వర్షిణి, అస్మిత, వేద శ్రీ, అద్విత బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ రమేష్ పవర్, అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ఖాన్, వినోద్ ఆధ్వర్యంలో నగరంలోని క్యూరియస్ టైక్వాండో అకాడమీలో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించి జిల్లా కీర్తిని చాటిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. క్రీడలు మానసిక దృఢత్వంతో పాటు చదువులో రాణించడానికి తోడ్పడతాయని, ఉద్యోగాలలో సైతం క్రీడా కోటా క్రింద 2% మినహాయింపు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి పథకం సాధించిన క్రీడాకారులు నిరాశ చెందకుండా త్వరలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జిల్లా స్థాయిలో రాణించి తమ సత్తా చాటాలని కోరారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి మెడల్స్ సాధించి జిల్లా అసోసియేషన్ కు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వీళ్లను తర్ఫీదునిచ్చి మెడల్ సాధించేలా కృషిచేసిన కోచ్ వినోద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాన నాగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**
బోధన్ పట్టణంలో నాగుల పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఏక చక్ర నగర్ కాలనీలో గల సంతాన నాగమ్మ ఆలయంలో తెల్లవారు జాము నుండి సాంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి బెల్లం,ప్యాలాలు,పుట్నాలు,చక్కెరతో నైవేద్యాలు సమర్పించారు. అందరిని సల్లంగా చూడాలని నాగమ్మ తల్లీని వేడుకున్నారు. సంతాన నాగమ్మ ఆలయం భక్తులతో కిటకిట లాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు గుమ్మల అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు తరలివస్తారని అన్నారు. కోరినా కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా నిత్యం భక్తుల కొంగుబంగారంగా సంతాన నాగమ్మ తల్లి నిలుస్తుందని అన్నారు.

TIMES OF VARTHA (30-07-2025)_times of varha main (13-2).qxd 7/30/2025 6:34 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారు"

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమం నిజామాబాద్ పట్టణంలోని హరిత హోటల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, బెల్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ జల్ - జమీన్ - జంగిల్ ( నీరు, అటవీ, భూ వనరులు) పై గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. సహజ వనరులపై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలని మనందరి కల గా ఉందని, ఈ కల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆక్రందన, ఆవేదనను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యం అని గుర్తు చేశారు. గిరిజనుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. పెట్టుబడి దారుల లబ్ధి కోసం మోదీ ప్రభుత్వం గిరిజనుల హక్కులను లాక్కోవడానికి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. బీజేపీ ఇప్పటికీ మతం పేరిట రాజకీయాలు చేసి ఓట్ల లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. గిరిజనుల కోసం పరితపిస్తున్న నాయకుడు రాహూల్ గాంధీ అని మరోసారి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసిల పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిందన్నారు.ఆదివాసులు గిరిజనులు అమాయకులు.. మంత్రి సీతక్క అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సమాజంలో ఆదివాసులు, గిరిజనులు అమాయకులని అన్నారు. వారు తమ అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వారిపై కొన్ని దుష్టశక్తులు మనువాదాన్ని రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ హయాం నుంచి ఆదివాసుల కోసం దళిత గిరిజనులకు సమాజంలో సమానత్వం కోసం నేటి వరకు పనిచేస్తూనే ఉందన్నారు. ఆదివాసుల మేలు కోరకు కుల గణన సర్వే జరిగిందన్నారు. తెలంగాణలో చేసిన సర్వే పై దేశ వ్యాప్తంగా చర్చ జరగుతుందన్నారు. కుల గణన సర్వే 90 శాతం పూర్తయిందని, గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని, గిరిజనులు మొదట విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సీతక్క సూచించారు. గిరిజనులు అటవీ భూములు, ఇతర వనరులు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణాను అప్పుల కుప్పగా మార్చిందన్నారు. రానున్న రోజుల్లో మిగతా హామీల అమలు కోసం కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన వారు ఆదివాస గిరిజనులకు సరైన మార్గంలో నడిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు కష్టపడాలని, అందుకోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ధన్పాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ వీక్లీ బజార్, బోయిగల్లీలోని శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయిగల్లీ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ పండుగ సంప్రదాయాలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పునరుద్ధరణ జరుగుతుందని, హిందూ ధర్మం ఖ్యాతి ప్రపంచదేశాల వరకు మారు మ్రోగుతుందన్నారు. నాగేంద్రుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, సమాజంలో శాంతి, సమృద్ధి కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పూజ కార్యక్రమాలను శ్రద్ధాభక్తులతో పాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీలినాలుక వ్యాధి నివారణ టీకాల

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మదనపల్లి మాక్లూర్ కేంద్రం లో పశు వైద్య పశువర్ధకశాఖ ఆధ్వర్యములో పశువైద్యులు డాక్టర్ ఉమామాసాహెర్ డాక్టర్ కిరణ్ దేశ్పాండే గొర్రెలలో అర్పడే నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఏ ఈ సందర్భంగా కుర్రకాపరులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం 29 07 2025 నిండి ఆగస్టు 8 2025 వరకు మాక్లూర్ మండల ఎన్ని గ్రామాలలో నిర్వహించబడుతుందని తెలియపరిచారు. ఈ వ్యాధి లక్షణాలనుసకాలంలో గుర్తించి చికిత్స చేయిస్తే గొర్ల మేకల కాపరులు నష్టపోకుండా ఉంటారని తెలియజేశారు. ఈ వ్యాధి చేసిన గొర్ల అధిక జ్వరం వలన ముక్కు నోరువెంట లాలాజలం కారుతుందని అలాగే నాలుక నీలి రంగులోకి మారుతుందని గొర్ల కుంటుతాయని దీనివలన నీరసించిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు వినిత వియల్ఒ ఆర్ కల్యాణి జవిఒ అహ్మద్ పాషా విఎ శ్యామల గంగాధర్ సికిందర్ ఒఎస్ పాల్గొన్నారు.

# ప్రకటనల బోర్డులు రోడ్ల పైకి వస్తే కేసులు నమోదు.




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వాణిజ్య,వ్యాపార ప్రకటనల బోర్డులు రోడ్ల పక్కన ఫుట్ పాత్ లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ ట్రాఫిక్ సి.ఐ చందర్ రాథోడ్ అన్నారు.మంగళవారం బోధన్ పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న దుకాణ యజమానులు, హెూటళ్ళు,మెడికల్ షాప్ నిర్వాహకులు వ్యాపారానికి సంబందించిన ప్రకటనల బోర్డుల ఏర్పాటు పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ కు,వాహనదారులకు,పాదచారులకు అంతరాయము కలిగించే విదంగా బోర్డులు ఏర్పాటు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రి సీతక్కను కలిసిన సిపి సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, రూరల్ వాటర్ సప్లై, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఐడి ఓ సి కలెక్టరేట్ లో పోలీసుల నుంచి బృందం గౌరవ వందనాన్ని లాంఛనంగా స్వీకరించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, రూరల్ వాటర్ సప్లై, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పువ్వుల మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# "ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి"

## మంత్రి సీతక్కను కోరిన ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అధికారిక పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రానికి విచ్చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి మంత్రి దనసరి సీతక్కను టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రిని ఘనంగా సన్మానించి ఉద్యోగుల సమస్యలైన పెండింగ్ బిల్లులు, పి ఆర్ సి, ఈ హెచ్ ఎస్ అమలుతో కూడిన ఇతరత్రా అంశాలపై, అంగన్వాడి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రటరీ జాఫర్ హుస్సేన్, టిఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మంగమ్మ, విజయలక్ష్మి, సునీల్, అంగన్వాడి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వాగులను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వాగులను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ మండలంలో గల కొండూరు, తుంపల్లి గ్రామాలలో వరద ప్రభావితానికి గురయ్యే బ్రిడ్జిలను స్వయంగా సందర్శించారు. ఇందులో భాగంగా కొండూరు గ్రామ సరిహద్దులో గల వాగు, తుంపల్లి నుంచి పాకాల మార్గ మధ్యలో గల కప్పల వాగు, సిరికొండ నుంచి న్యావనంది మార్గమధ్యలో గల వాగు దొ%శీ%డ్ల వాగులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్బంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రజల భద్రతకు సంబంధించి కీలక సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల అవసరం, ప్రాముఖ్యత గురించి వివరించి ప్రతి గ్రామంలో వీటిని ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఇన్స్పెక్టర్ బిక్షపతి, సిరికొండ ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ అవగాహన సదస్సు

## ముఖ్యఅతిథిగా మల్లు నందిని విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఉదయం 12గంటలకు మండల స్థాయి అవగాహన సదస్సును స్థానిక సంస్థల ఎన్నికలలో క్షేత్రస్థాయిలో అనుసరించవలసిన విధివిధానాల పై దిశా నిర్దేశం చేయనున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఈ కార్యక్రమానికి మండల కమిటీ తో పాటు క్లస్టర్ ఇంచార్జీలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామస్థాయిలో ఉన్న బూత్ కోఆర్డినేటర్స్ అన్ని శాఖల అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు హాజరుకావాలని బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు.

# బస్సు లారీ ఢీకొని 18 మంది మృతి

%రాంచీ: ఝార్ఖండ్ రాష్ట్రం దియోగఢ్ లో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మోహన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జామునియా గ్రామ శివారులోని గొడ్డ దియోగఢ్ ప్రధాన రహదారిపై బస్సు లారీని ఢీకొని 18 మంది మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. దేవఘర్లోని బాబా బైద్యనాథ్ను కన్వారియాలు సందర్శించడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# నాగుల పంచమికి ఉచిత ఆవుపాలు పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నాగుల పంచమి పండుగ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఉచిత ఆవుపాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ఏటా కూడా ఇందూరు గోసేవా సమితి, గోకుల్ గోసేవా సమితి నిజామాబాద్,పతంజలి యోగా కేంద్రం జాన్కంపేట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం కొనసాగింది.ఎడపల్లి మండలం, జాన్కంపేట్ గ్రామంలో ఇందూరు గోసేవా సమితి, గోకుల్ గోసేవా సమితి, పతంజలి యోగా కేంద్రం జాన్కంపేట్ సభ్యులు గ్రామస్తులకు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేశారు. నాగుల పంచమిని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ప్రజలకు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేయడం తమ సంప్ర దాయంగా వస్తోందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొనా న్నరు. జాన్కంపేట్ గ్రామంలోని యువకులు కూడా ఈకార్యక్రమంలో స్వచ్ఛందం గా పాల్గొని ఉచిత ఆవుపాల పంపిణీని చేప ట్టారు.కేవలం జాన్కంపేట్ మాత్ర మే కాకుండా, పోచారం, ఠాణా కలాన్ తదితర గ్రామాల్లోనూ ఆయా గ్రామాల యువకులు ఉచితంగా ఆవుపాల పం పిణీ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా నాగుల పంచమి పవిత్రతను చాటుతూనే, గ్రామస్తులకు ఆరోగ్యకరమైన ఆవుపాలను అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# పోచారంలో గుప్త నిధుల తవ్వకాల ఘటన.. నేడు ఆలయాల నిర్మాణానికి భూమిపూజ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో మూడు రోజుల క్రితం జరిగిన పోచమ్మ, నాగుల పుట్ట లను ధ్వంసం చేసిన ఘటన గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పోచమ్మ,నాగదేవతల పుట్టలను ధ్వంసం చేసి నిధుల కోసం అన్వేషించడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై విచారణ జరిపేందుకు మంగళవారం బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై రమ పోచారం గ్రామాన్ని సందర్శించి గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు, దేవతలకు జరిగిన అపచారం తొలగించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10:30గంటలకు ధ్వంసమైన గుడి వద్దనే పోచమ్మ, నాగదేవతల ఆలయాల భూమి పూజ నిర్వహించాలని పోచారం గ్రామాభివృద్ధి కమిటీ,గ్రామ పెద్దలు, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్ణయించాయి.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ఇంద్రకరణ్, సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్, విడిసి ఛైర్మన్ అంజని కుమార్,క్యాషియర్ కట్ట లక్ష్మయ్య, మాజీ విడిసి ఛైర్మన్ గంగాధర్, నాయకులు జక్కు రాజ్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ భూమిపూజ కార్యక్రమానికి పోచారం గ్రామంలోని గ్రామ పెద్దలు, యువకులు,అలాగే జానకంపేట గ్రామంలోని పెద్దలు, పోచారం-జానకంపేట గ్రామాల మధ్య శివారు ప్రాంతాల రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని గ్రామ అభివృద్ధి కమిటీ తరపున అధ్యక్షులు శ్యామల అంజనికుమార్, క్యాషియర్ కట్ట లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 30-07-2025


# ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత మీదే

## వైద్యాధికారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## మాక్లూర్ లో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి

టైమ్స్ ఆఫ్. వార్త – మాక్లూర్.

ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యాధికారులదేనని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాక్లూర్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి సెంటర్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, శాఖా గ్రంథాలయం, సబ్ పోస్టాఫీస్ తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఇందిరమ్మ ఇళ్ళ ప్రగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా మాక్లూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ బడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని, పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యాక్సినేషన్, టీ.బీ నిర్ధారణ పరీక్షలు శత శాతం జరిగేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీ.హెచ్.సీతో పాటు దీని పరిధిలోని ఆరు సబ్ సెంటర్ల ద్వారా అందించాల్సిన వైద్య సేవలు పక్కాగా ప్రజలకు అందేలా పర్యవేక్షణ జరపాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే, వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే గురుతర బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. మాతాశిశు మరణాలు చోట ంచేసు కోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ఆ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్ కు ఆనుకుని ఉన్న ఎంఈఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించగా, పలువురు సిబ్బంది విధుల్లో లేకపోవడాన్ని గమనించి హాజరు పట్టికను తనిఖీ చేశారు. సిబ్బంది గైర్హాజరు గురించి ఇంచార్జ్ ఎం.ఈ.ఓ సత్యనారాయణను ఆరా తీయగా, సెలవులో ఉన్నారని తెలిపారు. అక్కడినుండి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలుకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని రైతులు తెలిపారు. గోడౌన్ వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును ప్రదర్శించడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, శాఖా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో అది మూసి ఉండడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించి, లైబ్రరీ ఎందుకు తాళం వేసి ఉందని నిలదీశారు. జిల్లాలోని 24 గ్రంథాలయాలు సమయ పాలన పాటించేలా పర్యవేక్షణ జరపాలని, ఇకనుండి రోజువారీ నివేదికను తనకు పంపాలని ఆదేశించారు. లైబ్రరీని తెరిపించి, అందుబాటులో ఉన్న పత్రికలు, పుస్తకాలు, మ్యాగజైన్స్, పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి మద్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్ని గ్రంథాలయాలు తెరిచి ఉండేలా చూడాలన్నారు. అనంతరం సబ్ పోస్టాఫీస్ ను సందర్శించిన కలెక్టర్, ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. నగదు కొరత తీసుకోవాలని, లబ్దిదారులకు సకాలంలో పెన్షన్ మొత్తాలను అందజేయాలని సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వాకబు చేశారు. మంజూరీలు పొందిన ప్రతి లబ్దిదారు ఇంటి నిర్మాణం చేపట్టేలా ప్రోత్సహించాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ అవసరమైన వారికి ఐకేపీ ద్వారా రుణం అందేలా చొరవ చూపాలని సూచించారు.



## ఎడపల్లి మండలంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

శ్రావణమాసం శుక్ల పక్ష పంచమిని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున ఈవేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే మహిళలు, చిన్నారులు నాగదేవతకు పాలు పోయడానికి, నైవేద్యాలు సమర్పించడానికి మండలం లోని వివిధ గ్రామాల్లోని కాలనీలలో ఉన్న పుట్టల వద్దకు బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... శ్రావణ మాసంలో వర్షాలు ప్రారంభమవడం వల్ల పాముల సంచారం ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో ప్రజలంతా సుఖంగా ఉండాలని, నాగదేవత తమ కుటుంబ సభ్యులను కాపాడాలని ప్రార్థిస్తూ పుట్టలలో పాలు పోసి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. వెండి,రాగితో చేసిన నాగ పడగలను పూజించడం ద్వారా సర్పదోషాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారని,ఈ నమ్మకంతోనే మండలంలోని అన్ని ప్రాంతాలలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పుట్టలలో పాలు పోసి పూజలు చేశారు. అలాగే, మిగిలిన పాలతో తమ అన్నదమ్ములకు కళ్ళు కడగడం ఆచారంగా వస్తోందని మహిళలు వివరించారు.



# మంత్రి సీతక్కను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ

## మంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ ప్రకటించిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మొదటిసారి జిల్లా అధికార యంత్రాంగంతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్కకు నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువాతో సత్కారించి పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతు అర్బన్ నియోజకవర్గంలో గత 11 ఏళ్ల నుంచి ఒక్క ఇళ్ళు కూడా గరిబోనికి లబ్దిచేకురాలేదని అన్నారు. మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గనికి 3500 ఇండ్లు పూర్తి చేయాలనీ, జాగా లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయన్నారు. గత సంవత్సరం హౌసింగ్ మినిస్టర్ ఇదే కలెక్టరేట్లో సమీక్షా నిర్వహించి దసరాకే ఇండ్లు మంజూరు చేస్తామని ఇప్పటికి అతి, గతి లేదన్నారు. మూడు నెలలో ప్రభుత్వం చొరవ తీసుకొని 3500 ఇందిరమ్మ ఇండ్ల భర్తీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరమ్మత్తులు చేసిలబ్దిదారులకు పంపిణి చేయకపోతే ప్రజల తరుపున ఉద్యమం చేపడతాం అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షకు పునుకుంటాం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతుందన్నారు. రోజుకి 2 వేల మంది వస్తున్నా ఆసుపత్రిలో లిఫ్టులు పనిచేయడం లేదని, స్కానింగ్ యంత్రాలు సరిగా పనిచేయడం లేదని, వైద్యుల కొరత, వివిధ సమస్యల వలయంగా మారిన సివిల్ ఆసుపత్రి పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలన్నారు. మదర్, చైల్డ్ విభాగం ప్రారంభనికి నోచుకున్న వైద్యనికి నోచుకోవడం లేదన్నారు, వెంటనే సేవలందించే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ఉన్న బస్తి దావఖనలో సకల సౌకర్యాలు ఉన్నప్పటికీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని అన్నారు. జిల్లా వైద్య అధికారి ప్రత్యేక ద్రుష్టి పెట్టలని సూచించారు. అర్బన్ నియోజకవర్గనికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అర్బన్ నియోజకవర్గనికి ప్రత్యేక నిధులు 100 కోట్లు మంజూరు చేయాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్బన్ నియోజకవర్గం పలు సమస్యల పైన ఇంచార్జ్ మంత్రికి వినతిపత్రం అందజేశారు.



## ఇంచార్జి మంత్రికి ఘన స్వాగతం అలిగిన అధికార యంత్రాంగం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించేందుకు ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న సందర్భంగా మంత్రికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. సమీక్ష అనంతరం టీఎన్జీఓ, టీజీఓ, ఇతర సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు ఇంచార్జి మంత్రిని కలిసి వినతి పత్రాలు అందజేశారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం నాడు నాగుల పంచమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. భక్తులు, ముఖ్యంగా మహిళలు, ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.పండుగ సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతను పూజించి, పుట్టల వద్ద పాలు, పండ్లు, ఇతర నైవేద్యాలను సమర్పించారు.పూజల అనంతరం, మహిళలు ఇంటికి తిరిగి వచ్చి తమ అన్నదమ్ములకు కళ్లకు నీళ్లు చల్లి, హారతులు ఇచ్చారు. ఈ ఆచారం అన్నదమ్ముల దీర్ఘాయుష్షు, శ్రేయస్సు కోసం పాటించే సంప్రదాయంగా భావిస్తారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## లాభానా సమాజ్ ఎస్టి రిజర్వేషన్లకై మంత్రులతో భేటీ



లాభన సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌లను బీజేపీ సీనియర్ నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లంబాడీ సమాజ్ అధ్యక్షులు బస్సి తాన్ సింగ్ నాయక్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ల కోసం ఈ సమావేశం జరిగిందని తెలిపారు. కేంద్ర మంత్రులు, ఎంపీలకు తమ రిజర్వేషన్ల డిమాండ్‌తో కూడిన మెమోరాండంను అందజేశామని ఆయన వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాల్లో తమకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలని కోరారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, గాంధారి సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ, బీజేపీ నాయకులు రామ్ సింగ్, హరి, శంకర్, జమ్మూ, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో రైల్వేగేట్ల తాత్కాలిక మూసివేత...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని దూపల్లిగేటు,జైతాపూర్,జంలం గ్రామ శివారులోని రైల్వే గేట్లను నేటి నుండి తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు నిజామాబాద్ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.రైల్వేట్రాక్ మరమ్మత్తులు, అభివృద్ధి పనుల నిమిత్తం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బుధవారం సాయంత్రం నుండి గురువారం రాత్రి వరకు రైల్వేగేట్లు మూసి వేయబడుతుందని,పనులు పూర్తయిన తర్వాత శుక్రవారం నుండి వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.ఈరెండు రోజులు ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నసురుల్లాబాద్‌లో భూభారతి సర్వే....

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంఘం తండాలో భూభారతి సర్వే మంగళవారం జరిగింది. నసురుల్లాబాద్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్ గ్రామంలో పర్యటించి భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతులకు ఉన్న భూమిని సర్వే చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మధు, మాజీ ఎంపీపీ విటల్, మోహన్, తదితరులు ,పాల్గొన్నారు.



## గుజరాత్‌లో తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ బృందం పర్యటన..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ ,జనరల్ మేనేజర్ యూనుస్, మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్, గుజరాత్ లోని రాజ్కోట్ లో భూమి ఆగ్రో ఇండస్ట్రీస్ ను మంగళవారం నాడు సందర్శించారు. రోటివేటర్, కల్టివేటర్, సీట్ గ్రై నర్, ఫ్యాక్టరీని పరిశీలించి వారు ఆధునిక సాంకేతికత ఉత్పత్తి ప్రక్రియలను అధ్యయనం చేశారు. ఈ సందర్శన రెండు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో జరిగిందని పేర్కొన్నారు. వారి వెంట ఆగ్రో ఇండస్ట్రీస్ ముఖ్య అధికారులు, నాయకులు, తదితరులున్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-07-2025


# "సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదాం"

- అధికారులతో సమీక్షలో జిల్లా ఇంచార్జి మంత్రి అనసూయ సీతక్క
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవం, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం
- ఎరువుల కొరత తలెత్తకుండా చక్కగా వ్యవరిస్తున్నారని జిల్లా యంత్రాంగానికి ప్రశంస
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, సమిష్టి కృషితో నిజామాబాద్ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవం, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఎరువులు, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక పరిపుష్టికి చేపడుతున్న కార్యక్రమాలు, గృహజ్యోతి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ పనితీరు తదితర అంశాలతో పాటు తాగునీరు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాల వారీగా వివరాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన అన్ని చర్యలు తీసుకున్నామని, కలెక్టరేట్ లో, ఇతర శాఖల కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు కూడా అందుబాటులో ఉన్నాయని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వ్యాధులు ప్రబలిన సందర్భాల్లో తక్షణమే స్పందించేలా రాపిడ్ యాక్షన్ టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి సాధించామని, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ సజావుగా సాగుతోందని అన్నారు. ఎరువుల కొరత లేకుండా చూడటం అభినందనీయం

ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలో ఎరువుల కొరత తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తుండడం అభినందనీయమని ప్రశంసించారు. వానాకాలం పంట సీజన్ ముగిసే వరకు కూడా ఇదే తరహాలో పని చేయాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలని, అప్పుడే వారి దృష్టికి సమస్యలు వస్తాయని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు కూరగాయల సాగు విషయంలో ప్రోత్సహించేలా ఉపాధి హామీ పథకం ద్వారా తోడ్పాటును అందించే అంశాన్ని పరిశీలిస్తామని, నిజామాబాద్ జిల్లాలో దీనిని మొదటగా ప్రయోగాత్మక పద్ధతిలో అమలు చేసిన అనంతరం రాష్ట్రం అంతటా వర్తింపజేస్తామని మంత్రి వెల్లడించారు. నీటి పారుదల, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేలా కృషి చేస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చొరవ చూపుతామని అన్నారు. ఉమ్మడి జిల్లాను అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేలా అందరి సహకారంతో ముందుకు వెళ్తామని ఇంచార్జి మంత్రి స్పష్టం చేశారు. అంగన్వాడి భవనాలు, మహిళా శక్తి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, లోన్ బీమా తదితర ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. కాగా, సీఎంఆర్ ధాన్యం అందించకుండా అవకతవకలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టుతో పాటు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు అంశాలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చింది

### మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

చింతకాని,బోనకల్, ముదిగొండ అధ్యక్ష కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ మీట్ ను ఉద్దేశించి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను ప్రజలను గోస పెడుతుందని, స్వయానా ఉప ముఖ్యమంత్రి, నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా వ్యవహరిస్తూ ,ఆనాడు ఎన్నికల్లో గెలవడం కోసం గ్యారెంటీ కార్డులు పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో చెప్పిన పథకాలన్నీ అమలు చేస్తామని అబద్ధపు బాండ్ పేపర్లు, గ్యారెంటీ కార్డులతో ప్రజలను మోసం చేశారని రానున్నది బిఆర్ఎస్ పార్టీ, స్థానిక సంస్థల్లో ఓడిపోతామని భయంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను పార్టీ మారాలని ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని, నీ ప్రలోభాలకు లొంగే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లేరని కెసిఆర్ వెంటనే నడుస్తామని దృఢ సంకల్పంతో ఉన్నారు, ఏది ఏమైనప్పటికీ ఉపముఖ్యమంత్రి స్థాయిలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓడిపోతే రాష్ట్రంలో పరువు పోద్దనే భయంతో ఇలాంటి కవ్వింపు చర్యలు చేయడం వారి స్థాయిని దిగజార్చు స్థాయిని మానుకొని మహిళలకు మహాలక్ష్మి, పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం, బాలింతలకు కేసీఆర్ కిట్టు, నిరుద్యోగ భృతి, లాంటి పథకాల అమలుపై దృష్టి పెట్టాలని అన్నారు.కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య, బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్, ముదిగొండ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, ముదిగొండ రైతుబంధు మాజీ కన్వీనర్ పోట్ల ప్రసాద్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, మాజీ ఎంపీటీసీ పచ్చ సీతారామయ్య, మాజీ సర్పంచ్ దేవిడ్, గడ్డం శ్రీను, తోట ధర్మ, బంధం నాగేశ్వరావు, చావ హనుమంతరావు, కాకాని శీను,పారప్రసాద్, వెంగళ కనకయ్య తదితర టిఆర్ఎస్ పార్టీ చింతకాని,బోనకల్,ముదిగొండముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## అగ్రికల్చర్ కాలేజ్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజక వర్గం రుద్రూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆవరణలో బియస్సీ అగ్రికల్చర్ కాలేజీ నిర్మాణానికి మంగళవారం నాడు స్థలాన్ని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఫుడ్సైన్స్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ,పరిశోధన కేంద్రం అధికారిసమత,పరమేశ్వరి ,రుద్రూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## పొతంగల్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాక్టర్ యజమానుల నిరసన..

### వే బిల్లులు ఉన్నా ఇసుక తరలింపుపై అడ్డంకులు!..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం పొతంగల్ మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యజమానులు, కార్మికులు చెక్‌పోస్ట్ వద్ద నిరసనకు దిగారు. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద జరిగిన ఈ ఆందోళనలో సుమారు వందలమంది పాల్గొన్నారు. వే బిల్లులు కలిగినప్పటికీ ట్రాక్టర్లు ఆపివేసి ఇసుక తరలింపును నిరోధించడం పట్ల వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొతంగల్ మండలంలో సుమారు 80 మంది ట్రాక్టర్ యజమానులు, 200 మందికిపైగా కార్మికుల జీవనం పూర్తిగా ఇసుక తరలింపుపైనే ఆధారపడి ఉంది. మేం ఎలాంటి అక్రమాలు లేకుండా ప్రభుత్వానికి మంజూరైన అభివృద్ధి పనులకోసం, వే బిల్లులతోనే ఇసుకను తరలిస్తున్నాం. అయినా, కొంతమంది గ్రామస్తులు నమ్మశక్యం కాని ఆరోపణలు చేస్తూ మాపై నిందలు వేస్తున్నారు. ఇది మమ్మల్ని నాశనం చేయాలనే కుట్రగానే భావిస్తున్నాం అని తెలిపారు.

### తాసిల్దార్ ఆదేశాలతోనే ట్రాక్టర్లు ఆపివేశారా?

నిరసనకారుల ప్రకారం, సోమవారం ఉదయం నుంచే తమ వద్ద వే బిల్లులు ఉన్నప్పటికీ తాసిల్దార్ గంగాధర్ ఆదేశాల మేరకు చెక్‌పోస్ట్ వద్ద ట్రాక్టర్లను ఆపివేసి ఇసుక తరలింపును నిలిపివేశారు. దీనితో వారి జీవనాధారంఅస్తవ్యస్తమవుతోందని, వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

### కోడిచెర్ల గ్రామస్తులపై ఆరోపణలు:

పాత పోతంగల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు, కొడిచెర్ల గ్రామంలోని కొంతమంది తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అక్రమ ఇసుక తరలింపుగా ప్రచారం చేస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.334 సర్వే నంబరులో ఉన్న భూమిని అధికారులు ప్రభుత్వ భూమిగా ఇప్పటికే గుర్తించారు. అయినా మాపై తప్పుడు ప్రచారం చేస్తూ మా పని నిలిపివేయడాన్ని ఎలా సమర్థించాలి? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ యజమానులు, కూలీలు, తదితరులున్నారు.

## బాన్సువాడ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆవుపాలు పంపిణీ..





టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్, సంగమేశ్వర కాలనీ చౌరస్తా వద్ద నాగుల పంచమి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్ మంగళవారం నాడు ఉచితంగా ఆవుపాలను పంపిణీలి చేశారు. ఈసందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా పంచమి రోజున ఆవుపాలు వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాండ్ల కృష్ణ, చాకలి మహేష్,బోడ రాంచందర్, శంకర్,శివ సూరి, సంజయ్,పోల్కంగోపాల్,శ్రీకాంత్, తదితరులున్నారు.

## ఘనంగా గరుడ పంచమి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో గరుడ పంచమి సందర్భంగా మంగళవారం నాడు ఉదయం 8 గంటలకు శ్రీవారికి పంచామృత అభిషేకం, గరుడ వాహన సేవ ఘనంగా నిర్వహించారు. కాలసర్ప దోషాలు, వివాహ, సంతాన సమస్యల నివారణ కోసం పూజలు చేసి శ్రీవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తులకు ఉచితంగా ఆవుపాలు పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయం వద్ద నాగుల పంచమి సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబిలిపుర్ రాజు స్వామి ఆర్థిక సౌజన్యంతో భక్తులకు ఆవుపాలను ఆలయ కమిటీ యూత్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అమ్మ స్వాముల తరపున విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు

### ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కృత్రిమ నాగుల పుట్ట నిర్మాణం..

శ్రీ కనక దుర్గాదేవి ఆలయం పూజా మందిరం పరిసర ప్రాంతంలో ఉసిరి చెట్టు వద్ద ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు, కలమ్మ తల్లి ముద్దుబిడ్డ, ఇందూరి శ్రీనివాస్( పెయింటర్) స్వీయ పర్యవేక్షణలో కృత్రిమ నాగుల పుట్టను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ విధంగానే నాగుల పుట్టను ఏర్పాటు చేసి భక్తులకు నాగుల పంచమి సందర్భంగా నిర్మించడం, సౌకర్యాలు ఏర్పాటు చేయడం,గతకొన్నిసంవత్సరాలనుండి కొనసాగుతున్న తంతు. కృత్రిమ నాగుల పుట్ట నిర్మాణానికి ఆలయకమిటీప్రతినిధులసహకారం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుల్కర్ణి వంశీకృష్ణ ,తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌండ, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు సింగీతం విజయ్ కుమార్, దా వు గారి విట్టల్, పోల్కం కిషన్( మేస్త్రి), ఉప్పరి అరుణ్ కుమార్( మేస్త్రి), గడ్డమీది అంజా గౌడ్ తో పాటు యూత్ కమిటీ ప్రతినిధులు కట్టాల సంపత్ గౌడ్, జగన్నాథం శివకుమార్ ,రాకేష్ ,కట్టాల ప్రణీత్ గౌడ్, నవీన్, దుర్గా, పోల్కం చందు, అజయ్, గొల్ల భార్గవ్, కాశి, తదితరులు, పాల్గొన్నారు.

### రామ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో...

రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగపంచమి సందర్భంగా మంగళవారం నాడు ఉచిత ఆవుపాల పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్టీసీ కండక్టర్ నాగరాజు గుప్త, మోక్షిత్, అవంతిక తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులు, ముఖ్యంగా మహిళలు, ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.పండుగ సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతను పూజించి, పుట్టల వద్ద పాలు, పండ్లు,నైవేద్యాలను సమర్పించారు.పూజల అనంతరం, మహిళలు ఇంటికి తిరిగి వచ్చి తమ అన్నదమ్ములకు కళ్లకు నీళ్లు చల్లి, హారతులు ఇచ్చారు. ఈ ఆచారం అన్నదమ్ముల దీర్ఘాయుష్షు, శ్రేయస్సు కోసం పాటించే సంప్రదాయంగా భావిస్తారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బరాబర్ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నాం

### యువజన కాంగ్రెస్అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బి ఆర్ఎస్ ఖాళీ అవుతున్నందు న ఉనికిని చాటుకునే ప్రయత్నం.మీ నాయకుడు చేసిన అప్పులకు నేటికీ వడ్డీలు కడుతున్న కాంగ్రెస్ సర్కార్.10 సంవత్సరాలు బి.ఆర్.ఎస్ అధికారంలో ఉన్నా, ఐదు సంవత్సరాలు జిల్లా పరిషత్ కు చైర్మన్ గా ఉన్న, నియోజకవర్గంలో ఎక్కడ జరగని అభివృద్ధి కేవలం 18 నెలల్లో 3500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పరుగులు పెడుతుంది. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యంగా మా నాయకుడు భట్టి విక్రమార్క పై అవాకులు, చావాకులు మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని చింతకాని మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ హెచ్చరించినారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-07-2025


# నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు అలసత్వం...

**కూకట్‌పల్లి కి ఫండ్ విషయంలో**
**అన్యాయం జరిగింది..**
**అధికారుల పై అసహనం వ్యక్తం చేసిన**
**ఏమ్మెల్యే కృష్ణారావు...**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి మెట్రో పార్క్ వద్ద ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్ ఎన్ డి పి, జీహెచ్ ఏం సి హెచ్ ఏం డి ఏ,అధికారులతో నియోజకవర్గంలోని సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు... ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాళాలు.. డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోని 103 కోట్లు నిధులు కేటాయించామని.. కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై అసహన వ్యక్తం చేశారు.. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్‌లోని దీన్ దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, కేపిహెచ్ బి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారన్నారు. కేపిహెచ్ బి డివిజన్లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని



డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని..కేపీహెచ్ బి లో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుంది..1800 హాస్టల్స్ ఉన్నాయి..ఎలాంటి పర్మిషన్ లేవు...టౌన్ ప్లానింగ్ వాళ్ళు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారు.. కాంట్రాక్టర్ లు జాప్యం వహిస్తున్నారు వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు...బ్లాక్ లిస్ట్ లో పెట్టండి...అధికారులు ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం ఉండదు..

**కార్పొరేటర్ల కు గౌరవం లేదు..**

కూకట్ పల్లి కి ఫండ్ విషయంలో లో అన్యాయం జరింగింది.పక్క నియోజక వర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారు అని ఆరోపించారు..బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ ,శ్రీశ్రీ నగర్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు...గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80% పూర్తి చేసుకున్నామని అలాగే వాటర్ వర్క్స్ పనులు 90% పూర్తి చేసుకున్నామని ఆనాడు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే, నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు... ఎక్కడైనా నిధులు ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ ,నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని..అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు ,పగుడాల శిరీష బాబురావు,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్...మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , పగడాల బాబురావు , ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ,ఎస్ఎన్ డిపి జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలలో ఫీజులను పెంచకూడదు

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి కి వినతి..**
**ప్రభుత్వం విడుదల చేసే ఫీజు రియంబర్స్మెంట్ అమౌంట్‌ను**
**రూ70,000లకు పెంచాలి**
**స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం జవ్వాజి దిలీప్**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణకి చేపడుతున్న చర్యలను స్వాగతిస్తూన్నమని, ఫీజుల వ్యవహారం పై కమిటీ వేయడం హర్షణీయమని, తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలోనూ ఎట్టి పరిస్థితుల్లో ఫీజులను పెంచవద్దు అని మరియు టీ ఏ ఎఫ్ ఆర్ సీ కి నకిలీ నివేదికలను సమర్పిస్తున్న కళాశాలల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణకు చేపడుతున్న చర్యలను స్వాగతిస్తూ ఇంజనీరింగ్ కళాశాల ఫీజులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచకూడదు అని అన్నారు కళాశాల ఫీజులు పెంచినట్లయితే పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసిన వారు అవుతారు అని అన్నారు ప్రతి సంవత్సరం ఫ్యాక్ ఫైండింగ్ కమిటీ రిపోర్టులను,టీఏఎఫ్ఆర్ సీ కి, ఉన్నత విద్యా మండలి తెప్పించుకొని, మళ్లీ రీ వెరిఫికేషన్ చేయాలని కోరడం జరిగింది. కొన్ని ప్రైవేట్ కళాశాలలో నకిలీ శాలరీ రిపోర్ట్స్ ని చూపించి ఫీజు పెంచాలని ప్రతిపాదన పెడుతున్న కళాశాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ రూపాయలు 35000 రూపాయిల నుంచి 70 వేలకు పెంచాలని కోరారు. దీనిపైన సానుకూలంగా స్పందించిన ఉన్నత శాఖ విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి ఫీజుల ప్రక్రియకు సంబంధించి కమిటీ మీటింగ్ లు జరుగుతున్నవి, సాధ్యమైనంత వరకు ఏ కళాశాలకు ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించబోమని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పందించారు. విద్యార్థులు కోరిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు దుర్గ ప్రసాద్, ధనుంజయ్, తనుజ్, ఆనంద్ నితిన్, చందు, అశ్విన్, దీపక్ జయరాం తదిరులు పాల్గొన్నారు..

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి మంత్రి ,రాష్ట్రపంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అనసూయ సీతక్క అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు , పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేధనపాల్సూర్య నారయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి ,, జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్య , అడిషనల్ కలెక్టర్ కిరణ్కుమార్ ,జిల్లాప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# భూభారతిలో వచ్చిన దరఖాస్తులను మోకా పంచనామా చేసిన రెవెన్యూ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో మంగళవారం భూభారతిలో వచ్చినటువంటి సమస్యలనుడిప్యూటీ ఎమ్మార్వో సాయిలు, మోకా పంచనామ చేశారు. రైతుల పొలాల వద్దకు వెళ్లి ఫిర్యాదు దారుని పిలిపించివివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోకా పంచనామ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి గ్రామ రెవెన్యూ ఇంచార్జ్ జూనియర్ అసిస్టెంట్ రావర్తి రాజు, రికార్డు అసిస్టెంట్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన బిక్కునూరు చెందిన దేవుని భరత్ రాజ్

**కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్




కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో 800 పరుగు పందెంలో భిక్కనూర్ గ్రామానికి చెందిన దేవుని భరత్ రాజ్ గోల్డ్ మెడల్ సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

# పెద్ద మల్లారెడ్డిలో సీజన్ వ్యాధుల పట్ల అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త – భిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం, హేమలత, స్వరూప,తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి సర్వే నిర్వహించారు. వ్యాధుల పట్ల అవగాహనపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ, మలేరియా, పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఆశ వర్కర్ల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసన్నపల్లిలో వైద్య పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్



అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా కార్యక్రమాల అధికారి (PONCD) డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు... భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యమీమా పర్యవేక్షణలో ఇస్సన్నపల్లి సబ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతి ఇంటికి వెళ్లి 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తపోటు, మధుమేహం,జ్వర పరీక్షలు, మలేరియా,డెంగ్యూ టెస్ట్ , రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వెంకటరమణ,ప్రశాంత్, యశోద, ఆశ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇస్సన్నపల్లి గ్రామస్తులు ఖర్చుతో కూడుకున్న ఈ రక్త పరీక్ష లు మరియు మందుల పంపిణీ ద్వారా గ్రామీణ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకువెళ్లే అవసరం లేకుండా చేసిన డాక్టర్ ,యమీమా మరియు పర్యవేక్షణ అధికారి వెంకటరమణ , కు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు.

# మండలంలో పర్యటించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చింతకాని, నాగులవంచ, రేపల్లెవాడ గ్రామాలలో పర్యటించినరు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్ సీజనల్ వ్యాధులకు స్పెషలాఫీసర్‌గా నియమించి నారు. నాగులంచ గ్రామంలో పర్యటించి సీజనల్ వ్యాధులపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు ఏమైనా గ్రామంలో జ్వర పీడితులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇప్పటినుంచి ఆశాలు సిబ్బంది ప్రతిరోజూ ఫ్రైడే డ్రై డే నిర్వహించి లార్వాలు ఇండ్లలో లేకుండా చూసుకోనవలెనని ఆరోగ్య విద్య ప్రజలకు తెలియజేయవల్లని సూచించారు అదేవిధంగా వర్షాలు అధికంగా ఉన్న సందర్భంలో లార్వాణి వెంటనే తొలగించి దోమల బాధ నుండి అరికట్టుకోవాలని దోమతెరలు వాడవలనని మరియు యాంటీ లార్వా మెథడ్స్ ను తీమ పాస్ లాంటివి మొదలైనవి పిచికారి చేపించవలెనని చెప్పినారు. తర్వాత మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించినారు. చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినారు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ గారిని మండలంలో ఏ గ్రామంలో హాట్స్పాట్ ఏమైనా ఉన్నాయా అని అడిగినారు. జ్వర పీడితులకు వెంటనే రక్త పరీక్షలు జరిపి తగు చికిత్సలు చేయవలసిందిగా సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీరేందర్ సూపర్వైజర్ కృష్ణారావు ,సిస్టర్ లక్ష్మి, ఆశాలు దైవమా ,సుజాత, పద్మ, గ్రామ సెక్రెటరీ రామారావు పంచాయతీ సిబ్బంది నాగేశ్వరావు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ, సీతంపేట, చిన్న మండవ గ్రామాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పర్యటించి నారు. నాగులవంచ, సీతంపేట ,చిన్న మండవ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకు స్థాపన చేసినారు. చిన్న మండవ గ్రామంలో ఇటీవల మరణించిన అన్నదమ్ముల కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు, మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు ,ఎస్సై నాగుల మేర ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు, మూడు గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేషనల్ హాకీ టోర్నమెంట్‌లో సాయి లక్ష్మీ రిషిత

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



కాకినాడ లో జరిగే జూనియర్ నేషనల్ హాకీ టోర్నమెంట్ లో నాగులవంచ కి చెందిన గోనె సాయి లక్ష్మి రిషిత తెలంగాణ టీం కి ఎంపికైంది.ఆమెను పలువురు గ్రామస్తులు, వ్యాయామ ఉపాధ్యాయులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , వ్యాయామ ఉపాధ్యాయులు గోనె సైదేశ్వర రావు, రాము, నాగుల మేర తదితరులు అభినందించారు.

# నాగలవంచలో కేంద్ర అధికార బృందం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర అధికార బృందం నాగలవంచ గ్రామంలో గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్వాడి, దేవాలయము, సెగ్రిగేషన్ షెడ్ లను పరిశీలించి శానిటేషన్ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రామస్తులను రోజు వారి జరిగే శానిటేషన్ పనులపై దర్యాప్తు నిర్వహించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి .చిరంజీవి,ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వేణు ,సూపర్వైజర్ కృష్ణారావు, ఏఎన్ఎంలు సుజాత ,నర్సమ్మ, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి వెంకటేశ్వరరావు, ఆశాలు,అంగన్వాడీలు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ





(మొదటి పేజీ తరువాయి)..

సహకారం అందిస్తా నని తెలిపారు. భూనాది కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు భూసేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు,పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోతే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు, విద్యా బోధన పై నమ్మకం పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



## కృష్ణమ్మ పరవళ్లు..
## సాగర్ గేట్లను ఎత్తిన మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)..

అనంతరం విలేకరులతో మంత్రులు మాట్లాడుతూ.. ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని మేజర్ ప్రాజెక్టులను ఆధునీకరిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత వానాకాలం, యాసంగి, ప్రస్తుత వానాకాలం పంటకు సాగునీరు విడుదల చేయడం.. దానికి తగినట్టుగా సాగర్ జలాశయం పూర్తి స్థాయికి చేరుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. నిర్దిష్ట షెడ్యూల్‌కి ముందే సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేశామన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా విడుదలవుతున్న నీటితోపాటు అదనంగా మరో మూడు వేల క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ఆయకట్టుకు విడుదల చేస్తున్నామన్నారు. 18 ఏండ్ల తర్వాత తొలిసారి జులై నెలలోనే నాగార్జునసాగర్ జలాశయం పూర్తిగా నిండటం.. గేట్లను ఎత్తడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కుందూరు జయవీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్రపవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్ అజరు కుమార్, సాగర్ ప్రాజెక్టు ఎస్ఈ మల్లికార్జునరావు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### హాజరుకాని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సాగర్ గేట్లు ఎత్తే కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా హాజరు కావాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మంత్రులు మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో సాగర్‌కు చేరుకోవాల్సి ఉండగా 11.20 నిమిషాలకు వచ్చారు. అయితే, ఎయిర్‌పోర్టుకు ఉదయం 9 గంటలకే చేరుకోవాలని అనుకున్నా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆలస్యంగా వచ్చారు. అనుకున్న సమయానికే వచ్చిన మంత్రి కోమటిరెడ్డి ఉత్తమ్ కోసం ఎదురు చూసి.. ఆలస్యమైనందున హెలికాప్టర్ ఎక్కకుండా తిరిగి వెళ్లిపోయారు. దాంతో ఉత్తమ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సాగర్‌కు వచ్చారు. మంత్రులు పూజలు నిర్వహించిన అనంతరం 13వ గేటును ఉత్తమ్‌కుమార్ రెడ్డి, 14వ గేటును లక్ష్మణ్‌కుమార్ ఎత్తారు. అనంతరం మరో 6 గేట్ల ద్వారా మంత్రులు నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత అధికారులు డ్యాం 26 గేట్లను ఎత్తేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గైర్హాజరుపై విలేకరులు పలుమార్లు ప్రస్తావించగా మంత్రి ఉత్తమ్ దాటవేశారు.

# మహిళలు బాలికల భద్రతపై అవగాహన సదస్సు

### అమ్మాయిలు తెలిసి తెలియక చేసిన పొరపాట్లు జీవితంలో కోలుకోని దెబ్బతీస్తాయి..
### ప్రిన్సిపాల్ సదానందం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం మహబూబాబాద్ షీ టీం భరోసా సెంటర్ సహకారంతో " మహిళలు బాలికల భద్రత" పై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మాయిలు తెలిసి తెలియక చేసిన పొరపాట్లు జీవితంలో కోలుకోని దెబ్బతీస్తాయని, కావున అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతిరోజు అమ్మాయిలు తమకు అందమైన జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రుల కష్టాన్ని ఆలోచిస్తూ తదనుగుణంగా మంచి చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సునంద షీ టీం ఎస్సై మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో ఉండే విద్యార్థులు శరీరంలో జరిగే మార్పులను గమనిస్తూ వాటిని ఆధీనంలో ఉంచుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు, అలా కాకుండా తప్పుడు ఆలోచనలు వస్తే జీవితం మొత్తం నాశనం అవుతుంది అని తెలిపారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పై ప్రతి విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలని, డ్రెస్సింగ్ సెన్స్ కూడా ఉండాలని, ప్రతి అమ్మాయి అబ్బాయితో మాట్లాడేటప్పుడు కనీసం రెండు మీటర్ల దూరం పాటించాలని, పబ్లిక్ ప్రదేశాలలో అమ్మాయిల ప్రవర్తన జుగుప్సకరంగా ఉండరాదని చెప్పారు. అమ్మాయిలు సోషల్ మీడియా వల్ల జరిగే సంతోషం కంటే అనర్థాలే ఎక్కువ కాబట్టి వాటిని వాడకుంటేనే మంచిదని సూచించారు. చాలామంది అమ్మాయిలు 18 సంవత్సరాల కంటే ముందే అబ్బాయిలతో ప్రేమ పేరుతో వివాహాలు చేసుకుని ప్రస్తుతం పడరాని ప్లాట్లు పడుతున్నారని తెలిపారు. ఆర్థిక స్వాతంత్రం కోసం అమ్మాయిలు ఆరాట పడాలి కానీ ప్రేమ పేరుతో జీవితాన్ని ఆగం చేసుకోవద్దన్నారు. తెలియక ఎవరైనా తప్పు చేసిన ఆ తప్పును తెలుసుకొని కచ్చితంగా మారాలి కానీ ఇదే నా జీవితం అని కృంగిపోవద్దన్నారు. ఫోక్సు కేసులు ప్రస్తుతం అనేక నమోదవుతున్నాయి అంటే చాలామంది అమ్మాయిలు మోసపోతున్నారని అర్థం. చివరిగా తప్పును సరిదిద్దుకుంటే మీ జీవితం బాగుంటుంది అని గుర్తు పెట్టుకోవాలన్నారు. మీకు ఏ విధమైన సమస్యలు ఎదురైనా షీ టీం ను వెంటనే సంప్రదించాలని సమస్యలు పరిష్కరించుకోవాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన భరోసా సెంటర్ ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ చాలా మంది మహిళలు, బాలికలు తెలిసి తెలియక తప్పులు చేసి తర్వాత బాధపడుతూ భరోసా సెంటర్ ను సంప్రదిస్తున్నారని అలా కాకుండా తప్పులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆడ పిల్లపై ఉందని చెప్పారు. ఒకవేళ అనుకోకుండా ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మీరు ధైర్యంగా భరోసా సెంటర్ ని సంప్రదించాలని మీకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే కాకుండా మీకు భవిష్యత్తులో అలాంటి ఇబ్బందులు కాకుండా మార్గదర్శనం చేస్తామని చెప్పారు. కొందరు అనుకోని పరిస్థితుల్లో చిక్కుకొని బయటపడలేక ఇబ్బంది పడుతూ చివరికి మా దగ్గరికి వస్తారని, అలా కాకుండా ముందే ప్రతి విషయాన్ని ప్రతి నిర్ణయాన్ని జాగ్రత్తగా తీసుకుని జీవితంలో ఇబ్బంది పడకుండా ఉండాలని తెలిపారు. ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ హెడ్ కానిస్టేబుల్ సుప్రజా మాట్లాడుతూ మానవ రవాణా అనేది చాలా పెద్ద నేరమని చిన్న పిల్లలను యువతను పెద్దవారిని సైతం మానవ రవాణా చేసే వ్యక్తులు ఉండాలని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు పిల్లలను రవాణా చేసి బిచ్చగాళ్ళుగా, బాల కార్మికులుగా మారుస్తున్నారని, యువతను సైబర్ నేరాలు చేసే విధంగా ఉసిగొల్పి వారి జీవితం ఇబ్బందుల పాల్ చేస్తున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరికైనా అలాంటి వ్యక్తులు తారస పడితే మా యూనిట్ ని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె స్వాతి, సీనియర్ అధ్యాపకులు కుమార్, స్టూడెంట్ కౌన్సిలర్ బి శ్రీను, అధ్యాపక బృందం సాదిక్, అలీపర్వీన్ బేగం, చొప్పరి శ్రీనివాస్, రవి కిరణ్,సురేందర్, రియాజ్, నవీన్, సరిత,భార్గవి, స్వరూప, కళాశాల సిబ్బంది పూర్ణిమ, రవి, శ్రావణ్, భాగ్యలక్ష్మి,లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు..

## కూల్చిన పెద్దమ్మ ఆలయాన్ని పునర్నిర్మించాలి..
### జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బంజార హిల్స్ రోడ్ నెంబర్-12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే, వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ సాగర్, జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ లతో కలిసి సోమవారం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు.. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటారని అన్నారు. కానీ 30-40 సంవత్సరాల పైచిలుకు పూజలు అందుకుంటున్న ఓ ఆలయాన్ని పూర్తిగా కూల్చివేయడంతోపాటు విగ్రహాన్ని మాయం చేయడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు శాంతియుతంగా ఆలయాన్ని సందర్శించి వెళ్లడానికి తాము వచ్చామని తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని న్యాయపరమైన పోరాటంలో తాము ముందుకు సాగుతామని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, వేముల మహేష్ , ఎన్. నాగేంద్ర ,గడ్డం వీర ,పులగం సుబ్బు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా డాక్టర్ సి నారాయణ రెడ్డి 94వ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జ్ఞానపీఠ అవార్డు గ్రహీత,సినీ గేయ కవి పద్మ విభూషణ్ డాక్టర్ సి నారాయణ రెడ్డి 94వ జయంతి సభ ఫిలిం ఛాంబర్, ఫిలింనగర్ హైదరాబాదు లో మంగళవారం జరిగింది, ఈ జయంతి సభకు ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సినీ నిర్మాత అంజయ్య, జైహింద్ గౌడ్ సినీ నిర్మాత,టి సి వి గౌరవ అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, టియూ జేఏసీ సలహా దారు రంగారెడ్డి,మౌనశ్రీ కవి రచయిత, టీసీవీ రాష్ట్ర కార్యదర్శి, మోహన్ బైరాగి, సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్,శ్రావణ్ గౌడ్ సినీ నిర్మాత, మాణిక్ సినీ ఆర్టిస్ట్, సినారె అల్లుడు వెంకటేశ్వర్ రెడ్డి,తుల్జా రెడ్డి, డాక్టర్ ఇస్లాముద్దీన్, నరసింహారెడ్డి, బాలు, తదితరులు వక్తలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుండి తెలుగు సాహిత్య ఎన్నో పుష్కర అవార్డులు పొందిన ఏకైక వ్యక్తి సి నారాయణ రెడ్డి అని అన్నారు, ఎన్నో పాటలు కవితలు రాశాడు, విశ్వంభర కవిత్వానికి జ్ఞానపీఠ అవార్డు, పద్మ విభూషణ్ అవార్డు, కళా ప్రపూర్ణ, ఎన్నో సాహిత్య అకాడమి అవార్డులు తనకు వచ్చాయి, సినిమా రంగంలో గులేబకావళి సినిమా నుండి ప్రారంభమైన ఆయన ప్రస్థానం 3000 పాటలు రాశారు, తన ప్రతిభ కృషి ని పాలకులు గుర్తించాలని ఆయన విజ్ఞాన మందిరాన్ని, ట్యాంక్ బండి పై ఆయన విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, ఆంధ్ర తెలంగాణ సినిమా విభజన జరగాలని వారు డిమాండ్ చేశారు. ఈ జయంతి సభలో చంద్రన్న ప్రసాద్, వెంకట్ స్వామి, సుచరిత, సుజీ సినిమా కవులు కళాకారులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న మల్లు నందిని విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క కొత్తపల్లి. దానియేలు కుమారుడు కొత్తపల్లి అబ్రహం నూతనంగా మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, రావినూతల గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి రవి తెలిపారు.

## ఏ దేశాధినేతా చెప్పలేదు

మొదటి పేజీ తరువాయి)..

మరునాడు భారత్‌పై దాడికి పాల్పడితే.. పాకిస్థాన్‌పై క్షిపణుల వర్షం కురిపించాం. భారత్ దాడులతో పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేసలు ఎంతగా దెబ్బతిన్నాయంటే.. ఇంకా ఐసీయూలోనే ఉన్నాయి. పాకిస్థాన్‌కు పరిస్థితి ఏమిటో అర్థమైపోయి.. అణ్వస్త్ర దాడులంటూ బెదిరింపులకు దిగింది. కానీ ఏ తొందరపాటు నిర్ణయం తీసుకున్నా.. ఆపరేషన్ సిందూర్ మొదలు సింధు నది (సింధు జలాల ఒప్పందం) వరకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పాకిస్థాన్‌కు తెలుసు. ఎలాంటి దాడి చేసినా మరింత భారీ స్థాయిలో ప్రతిదాడి ఉంటుందని అర్థమైంది. అందుకే ఏమీ చేయలేకుండా ఉండిపోయింది" అని మోదీ చెప్పారు. 'చాలా దెబ్బతీశారు. ఇక చాలు (బహుత్ మారా. బస్ కరో)' అంటూ పాకిస్థాన్ డీజీఎంఓ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్) కాళ్లబేరానికి వచ్చారని పేర్కొన్నారు. 'ఒకవేళ మీరు ఏమైనా చేయదలిస్తే.. ఫలితం చాలా దారుణంగా ఉంటుంది' అని హెచ్చరించామని తెలిపారు. దేశంలో ఇంతకుముందూ ఉగ్రదాడులు జరిగాయని, ఏం చేసినా తమకేమీ కాదని వాటి సూత్రధారులు ధైర్యంగా ఉండేవారని.. కానీ ఇప్పుడు భారత్ వెంటాడుతుందని వారికి అర్థమైందని చెప్పారు.

### పాకిస్థాన్ ప్రతినిధుల్లా కాంగ్రెస్, మిత్రపక్షాలు

కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు దురదృష్టవశాత్తూ పాకిస్థానీ తప్పుడు ప్రచారానికి ప్రతినిధులుగా మారిపోయాయని ప్రధాని మోదీ మండిపడ్డారు. భారత్ అన్ని అంశాల్లో స్వయం సమృద్ధి సాధిస్తే.. కాంగ్రెస్ మాత్రం పాకిస్థాన్ మీదే ఆధారపడిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిపై పాకిస్థాన్ పాడిన పాటే కాంగ్రెస్ పాడుతుండటాన్ని, పాకిస్థాన్‌కు రిమోట్ కంట్రోల్‌లా మారిపోవడాన్ని చూసి దేశమంతా విస్తుపోయిందని వ్యాఖ్యానించారు. దేశంలో ఉగ్రవాదం పెచ్చరిల్లుతున్న సమయంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చూసీచూడనట్టు వదిలేసిందని.. ఉగ్రవాద నిరోధక చట్టాలను నిర్వీర్యం చేసిందని మోదీ ఆరోపించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999